W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

9-5-2025



02

## రామయ్య సేవలో మంత్రి



06

## సైన్యం చూపిన ధైర్యం దేశానికి గర్వకారణం

ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రస్థావరాలపై దాడి చేసి భారత సైన్యం చూపిన ధైర్యం దేశానికే గర్వకారణం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. టీపీసీ ఆదేశానుసారం గురువారం నగరంలో భారత్ ఆర్మీకి మద్దతుగా సంజీవరెడ్డి భవనం నుండి అమరవీరుల స్థూపం వరకు శాంతి యుత సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు,కార్పొరేటర్లు, ప్రస్తుత,మాజి ప్రజా ప్రతి నిధులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.



09

## ఉగ్రవాదం దేశానికి పెను ప్రమాదం

### ఈర్లపుడి సభలో కూనంనేని

ఉగ్రవాదం దేశానికి ప్రమాదమని అది ఏ రూపంలో ఉన్న ఉగ్రవాదాన్ని తుద ముట్టించాల్సిందేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. -ఉగ్రవాదంపై పోరుకు భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడమే కాకుండా కవ్వింపు చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు.



05

# మంత్రుల ధూంధాం

- వైద్యకళాశాలకు నలుగురు మంత్రులు.. భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- రఘునాథపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల, పొంగులేటి
- వైద్యరంగానికే ప్రథమ ప్రాధాన్యం.. ఖమ్మం తెలంగాణకే దిక్సూచి
- మంత్రుల ప్రకటన.. ఉత్సాహంగా కార్యక్రమాలు.. ఆకస్మిక తనిఖీలు

ఖమ్మం, మహా

**ఖమ్మం - మహా:** మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.



# రామయ్య సేవలో మంత్రి

**మహా భద్రాచలం:** రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వామి వారి చిత్ర పటాన్ని పొంగులేటి దంపతులకు అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఫార్మసీ విద్యార్థులతో గంజాయి దందా

**అశ్వారావుపేట, మే 8, మహా:** యువత మత్తు మాయలో చిక్కుకుంటోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో గంజాయి రవాణా చేస్తున్న ఏడుగురు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్ గిరి నుంచి గంజాయి కొనుగోలు చేసి, అశ్వారావుపేట మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తుండగా, భద్రాచలం రోడ్డులోని ఊట్లపల్లి వద్ద అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న మూడు బైక్‌లను పోలీసులు ఆపి తనిఖీ చేశారు. వాహనాల తనిఖీలో వారి వద్ద 2.75 లక్షల రూపాయల విలువ గల ఐదున్నర కిలోల నిషేధిత గంజాయి బయటపడింది. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని ఆరు సెల్ఫోన్లు, మూడు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన వారిలో ఇద్దరు ఫార్మసీ విద్యార్థులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. నిందితుల్లో అశ్వారావుపేటకు చెందిన ముగ్గురు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన ముగ్గురు ఉన్నారు. ప్రధాన నిందితుడు, హైదరాబాద్ చంపాపేటకు చెందిన సంజయ్ పరారీలో ఉన్నాడు. పోలీసుల దృష్టికి వచ్చిన సమాచారం ప్రకారం, ఈ యువకులు గంజాయి వినియోగించడమే కాదు, చిన్న చిన్న




పొట్లాలుగా విక్రయించేందుకు కూడా ప్రయత్నిస్తున్నారు. మత్తు క్షణికానందమే.. కానీ జీవితాన్నే చీకట్లోకి నెడుతుంది. మీ భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దు. మంచిని ఎంచుకుని ముందుకు సాగండి. మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి అని పోలీసులు హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి, వారి స్నేహసంబంధాలను, అలవాట్లను గమనించాలి అని సూచించారు. ఈ తనిఖీలను అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్సై యాయతి రాజు నేతృత్వంలో నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రరావు, కానిస్టేబుళ్లు హరిబాబు, కృష్ణ ప్రసాద్, రమేష్ రావు, రామకృష్ణ, నరేష్ బాబు, భానుచందర్, వెంకటేశ్వరరావు, సంతోష్ లు కీలక పాత్ర పోషించారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యుండి ఐఎస్ఇ పోర్టల్లో నమోదు అవ్వాల్సిందే

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**భద్రాద్రి కొత్తగూడెం, మే 8 (మహా):** ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యు డి ఐఎస్ఇ ం పోర్టల్లో ఖచ్చితంగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడి ఓసి కార్యాలయం సమావేశం మందిరం నందు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం లో బాలికల కంటే బాలురు వెనుకబడి ఉండటానికి గల కారణాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ లో కూడా డిజిటల్ ఎడ్యుకేషన్ మరియు ఫేషియల్ అటెండెన్స్ ప్రవేశ పెట్టేలా చూడాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో అతిపెద్ద మైదానాలు ఉన్నప్పటికీ ఇంకుడు గుంతల నిర్మాణం జరగడం లేదని, వెంటనే అన్ని కళాశాలల్లో ఎకరాకి ఐదు ఇంకుడు గుంతలు లు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ కళాశాలలో పరీక్షకు హాజరైన సంఖ్యకు, యుడిఐఎస్ఇం నందు నమోదు కు చాలా తేడాలు ఉన్నాయని, కళాశాల ప్రిన్సిపాల్ లను పిలిపించి జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అందరూ ఇక్కడే విద్యార్థులందరినీ యుడైస్ ప్లస్ పోర్టల్ లో నమోదు చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి మరియు కోఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**భద్రాద్రి కొత్తగూడెం, మే 8 (మహా ) : జిల్లా** కోర్టులో జూన్ 14న జరగనున్న జాతీయ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కార మయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ సూచించారు. గురువారం తన ఛాంబరులో కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, ఈపీటీ కేసుల వివరాలను పోలీస్ స్టేషన్ వారీగా అడిగి తెలుసుకున్నారు. సంబంధిత కేసులను వీలైనంత త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ అదాలత్‌లో సాధ్యమైనన్ని కేసులు పరిష్కారం కావడం ద్వారా ప్రజలకు వేగంగా న్యాయం అందేలా చూడాలని కోరారు.

# ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తుల చేసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మే 8 (మహా):** ఒప్పంద ఉద్యోగాలకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ర్యాంప్ పథకానికి ఒప్పంద పద్ధతిలో మేనేజర్, సహాయ మేనేజరు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పరిశ్రమల శాఖ జీఎం తిరుపతయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్య ర్థులు ఈ నెల 10వ తేదీలోపు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు .ఎన్ఐఎంఎస్ఎంఇ.జిఒవి.ఇన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఐ డి ఓ సి కార్యాలయంలో ని పరిశ్రమల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

03
FOLLOW: @ANNTELUGU
9-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## భారత త్రివిధ దళాలకు మద్దతుగా మానవహారం

**కామేపల్లి మే 8 - మహా:** సింధూర్ లో పాకిస్తాన్ ఉగ్రవాదులపై విజయం సాధించినందుకు మద్దతుగా కామేపల్లి మండల కేంద్రంలో గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు, ప్రపంచం లో భారతీయుల జోలికొస్తే తమ నైపుణ్యత యుద్ధంలో ఎలా ఉంటుందో శత్రుదేశం పాకిస్తాన్ ఈ యుద్ధం ద్వారా భారత సత్తా నిరూపణకు విజయ దుందుభి మోగినందుకు గర్వంగా ఉందని ప్రజల మద్దతు ఎల్లప్పుడు సైన్యం కు ఉంటుందని అన్నారు, సైనికులు దేశ ప్రజల కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా యుద్ధం చేయడం గర్వంగా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో బి ర్ ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నమల రాంబాబు,కాంగ్రెస్ యువ నాయకులు భూక్యా సుమన్ నాయక్,కొర్ర రాములు, బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాలురి రామ చంద్రయ్య, మండల అధ్యక్షులు రామారావు, తెలుగుదేశంమాజీ మండల అధ్యక్షుడు హరి నాయక్, వెగ్గలం సత్యనారాయణ,సేవలాల్ దేవాలయం పూజారి ఆంగోత్ రమేష్,సాయి బాబ దేవాలయ పూజారి పుల్లయ్య స్వామి సీపీఐ మండల నాయకులు బాగం రామారావు, దివ్వెల రామనర్శయ్య,ఉపాద్యాయులు రమేష్,బాలాజీ, గణేష్ పాల్గొన్నారు.

## కూసుమంచిలో ట్రాలీ ఆటో బోల్తా





**కూసుమంచి, మే 8, మహా:** మిర్చి కూలీలను తరలిస్తున్న ట్రాలీ ఆటో బోల్తా పడిన ప్రమాదంలో 8 మంది మహిళ కూలీలకు గాయాలైన ఘటన కూసుమంచి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన పలువురు కూలీలు పలు గ్రామాల్లో మిరపకాయలు వేరేందుకు కూలి పనిమీద ట్రాలీ ఆటోలో ఉదయం బయలుదేరారు. పనులు ముగించుకుని స్వగ్రామమైన తురకగూడెం వెళ్తుండగా మార్గమధ్యలో కూసుమంచి గ్రామ శివారు గంగాదేవి చెరువు కట్ట వద్ద ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఆటో రోడ్డుపై పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలకు గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు క్షతగాత్రులను కూసుమంచి లోని పిహెచ్ సి కి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రభుత్వ దావఖానాలో డాక్టర్, సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో హాస్పిటల్ ఆవరణంలో క్షతగాత్రులు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రమాద విషయం తెలుసుకున్న కూసుమంచి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక పరిస్థితి భాగలేదంటూ అందాల పోటీలా



**కారేపల్లి, మహా:** ఆర్థిక పరిస్థితి బాగలేదని ప్రజలకిచ్చిన హామీలు పక్కన పెడుతున్న సీఎం రేవంతర్ రెడ్డి అందాల పోటీలు అవసరంగా కనిపిస్తున్నాయని ఐద్వా కారేపల్లి మండల అధ్యక్షురాలు కొండెబోయిన ఉమావతి విమర్శించారు. శుక్రవారం కారేపల్లి సూరపాక ధనమ్మ ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమావతి మాట్లాడుతూ పెట్టుబడిదారులు తమ స్వాలాభం కోసం మహిళలను ఆట వస్తువులుగా తమ వాణిజ్య ప్రకటనలో చూపుతున్నారన్నారు. దానికి ప్రభుత్వం మద్దతు ఇచ్చి హైదరాబాద్‌ను వేదిక చేయటం విచారకరమన్నారు. తెలంగాణ మహిళ వీరోచిపోరాటం, త్యాగచరిత్ర కు నిదర్శమన్నారు. అలాంటి రాష్ట్రం ను ఆందాల పోటీల పేరుతో అసభ్య ప్రదర్శనలకు నిలయంగా చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో జరిగే అందాల ప్రదర్శన పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐద్వానాయకురాళ్లు లలిత, లక్ష్మి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మా త్యాగాలు గుర్తించండి

- తెలంగాణా ఉద్యమంలో సర్వం కోల్పోయిన ఆవేదన
- భూక్యా చందు నాయక్
- ఉద్యమ సమయంలో బలమైన టీఆర్ఎస్ నేత... నేడు కోర్టుల చుట్టు తిరుగుతున్న ఆవేదన



**కారేపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రాణాలను పణంగా పెట్టి, కుటుంబ జీవనాన్ని తృణప్రాయంగా లెక్కచేయకుండా ముందుకు సాగిన నాయకుల ఆవేదన రోజుకోసారి మళ్లీ వినిపిస్తుంది. అప్పటి టీఆర్ఎస్, నేటి బీఆర్ఎస్ కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన నేతలు రాజకీయంగా పక్కకు నెట్టబడ్డారు అన్న భావన ఇప్పుడు బలంగా వ్యక్తమవుతోంది. టీఆర్ఎస్ ఉద్యమ సమయంలో సింగరేణి మండల అధ్యక్షుడిగా సేవలందించిన భూక్యా చందు నాయక్ తాజాగా తన హృదయాన్ని చీల్చేలా తన బాధను వ్యక్తపరిచారు. తెలంగాణా కోసం పోరాడాం. జీవితంలో ఎన్నో కోల్పోయాం. కానీ ఇప్పుడు నాకేమీ మిగలలేదు. ఉద్యమ సమయంలో నమోదైన రైల్వే కేసులు, సివిల్ పోలీస్ కేసుల కారణంగా ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. ప్రతి నెల రైల్వే కోర్టులు, జిల్లా కోర్టుల ఎదుటే మా జీవితం సాగుతుంది," అని ఆయన వాపోయారు.

### వలస నాయకులకు లాభాలు నమ్మకస్థులు నిర్లక్ష్యం

పార్టీ అధికారంలోకి రాగానే ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నేతలు అధిక పదవులు పొందారు. అధికారంలో ఉన్నప్పుడు గెలిచినవారు, అధికారం పోయిన వెంటనే కండువాలు మార్చుకుని వెళ్లిపోయారు. కానీ మేమైతే పార్టీకి ఎప్పుడూ వెన్నంటి ఉన్నాం, పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేశాం, అని చందు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.

### మా బాధను పార్టీ గుర్తించాలి


తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసిన మాతో పాటు ఉన్న చాలా మంది నాయకులు నేడు నిర్లక్ష్యం పాలవుతున్నారు. నమ్మకంగా పని చేసిన వారిని గుర్తించి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మాకు అవకాశాలు ఇవ్వాలి. మేము సర్పంచ్, ఎంపిటీసీ, జెడ్పిటీసీ లాంటి పదవుల్లో సేవలందించగల సామర్థ్యం ఉన్న వారమే. పార్టీ ఇప్పటికైనా ఆ విషయాన్ని గుర్తించాలి" అని ఆయన వినమ్రంగా విజ్ఞప్తి చేశారు.
చివరిగా, ఉద్యమ సమయంలో తమ వంటి నేతలు చేసిన త్యాగాలను గుర్తించి, పార్టీ పరంగా న్యాయం జరగాలని కోరారు. "పార్టీకి గుర్తింపు తెచ్చినవాళ్లకే గుర్తింపు లభించకపోతే, అది త్యాగాలపై అపహాస్యమే అవుతుంది," అని ఆయన తేల్చిచెప్పారు. ఈ వ్యాఖ్యలు స్థానికంగా తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. నిజంగానే ఉద్యమ సమయంలో పని చేసినవారికి పార్టీ గౌరవం ఇస్తుందా లేదా అన్నదే ఇప్పుడు ప్రజల మధ్యం ప్రధాన ప్రశ్నగా మారుతోంది.

## తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీలు ఎన్నిక

**బోనకల్ - మహా:** ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే నూతన కమిటీల ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని చోప్పకట్లపాలెం, ఆళ్లపాడు గ్రామాలలో గురువారం మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెదేపా ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్యలు పాల్గొన్నారు. చౌప్పాకట్లపాలెం గ్రామ అధ్యక్షుడిగా ఎసుపోగు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మండేపూడి గోర్కెలతో పాటు 8మంది సభ్యులతో కమిటీని వేయడం జరిగినది.ఆళ్లపాడు గ్రామ అధ్యక్షుడిగా మరీదు బరకయ్య, ప్రధాన కార్యదర్శిగా తాళ్లూరు కోటేశ్వరరావు ఎనిమిది మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా నియమితులైన వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగినది ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ పునర్నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## కర్రె గుట్టలో మరో ఎన్కౌంటర్



**మహా భద్రాచల:** కర్రె గుట్టలో మరో ఎన్కౌంటర్ చోటు చేసుకుంది. బుధవారం జరిగిన ఎన్కౌంటర్ లో 22 మంది మావోలు మృతి చెందగా, గురువారం మధ్యాహ్నం భద్రతా బలగాలకు, మావోలకు మధ్య జరిగిన ఎదురు కాల్పులలో మరో 10 మంది మావోలు మృతి చెందారు. మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న తో పాటు మరో అగ్రనేత బండి ప్రకాష్ ఉన్నారు. చంద్రన్న పై కోటి రూపాయల రివార్డ్ ఉంది. కాగా మావోలు బలగాలను లక్ష్యంగా చేసుకుని పేల్చిన ఐ ఈ డి ఘటనలో ఐదుగురు జవాన్ లు మృతి చెందారు.





# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఖమ్మం - మహా:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసియూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు. ఆసుపత్రిలో అందు బాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందు బాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసు కున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది, ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు. ల్యాబ్ లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు.వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖామాత్యులకు వినతిపత్రం అందజేశారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, వైద్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణిందర్ రెడ్డి, ఉమామహేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, డా. కిరణ్ కుమార్, వైద్యాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

**బోనకల్, మే-8, మహా:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం బోనకల్, పెద్ద బీరవెల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బోనకల్ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 58, పెద్ద బీరవెల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 200 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రిలో భారీ వర్షం

## పలుచోట్ల పడిన పిడుగులు



**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణంలో గురువారం సాయంత్రం గాలి దుమ్ముతో కూడిన భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. పలు ప్రాంతాలలో పెద్ద శబ్దంతో పిడిగులు పడ్డాయి. స్థానిక రాజ రాజేశ్వరీ గుడి దగ్గర కొబ్బరి చెట్టుపై పిడుగు పడి చెట్టు దగ్ధం అయింది.

# ఖమ్మంలో మంత్రుల ధూంధాం

- వైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు
- 11 వేల 600 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం.
- 90 ట్రామా సెంటర్లు 450 కోట్ల రూపాయలతో ఏర్పాటు.
- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు.
- రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల, పొంగులేటి









**ఖమ్మం - మహా:** మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024- 25 ఒక్క సంవత్సరంలోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని, దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి కలిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. 22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని, రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని, 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు. సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డీప్యూటి సీఎం తెలిపారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధార పడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు, ఆర్గన్ రిట్రివల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయబోతున్నామని అన్నారు. ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మిడ్ వైఫరీ కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలీవరి తగ్గుతాయని అన్నారు. పేదల వైద్యం, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. జీవితంలో సడన్ గా వచ్చే వైద్య ఖర్చుల నుంచి సామాన్యులకు విముక్తి కలిగించేందుకు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని, అవసరమైన మేర మానవ వనరులు, పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు. రాష్ట్రంలో జాతీయ, స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని, నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా, వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని, ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరించాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్యం, విద్య రంగంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు నమూనాను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**చింతకాని, మే 8 ( మహా):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పటిస్తాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను చింతకాని మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నమూనాని మండల కాంగ్రెస్ నాయకులు గురువారంఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,పేదవాడికి సొంత ఇల్లు కలను సహకారం చేసే క్రమంలో ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేసారు అని తెలిపారు. మరల ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్లను ప్రతి పేదవాడికి ఇవ్వటం చాలా సంతోషాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, వందనం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**ఖమ్మం, మే 8 ,మహా:** ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అకాల వర్షాలు, అధికారులు నిర్లిప్తత మూలంగా తీవ్ర అగచాట్లు పడుతున్నారని, తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవన్‌లో కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో సుదర్శన్‌రావు మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి అన్నదాతలు పండిరచిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా తీవ్ర జాప్యం చేస్తుందని విమర్శించారు. రైతులు ఎప్పుడెప్పుడు తమ ధాన్యాన్ని కొనుగోలు చేస్తారో అని వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని, మరోవైపు అకాల వర్షాల పడుతుండటంతో ధాన్యాన్ని కాపాడుకోలేక అరిగోస పడుతున్నారు. ఇదే అదనుగా ధాన్యాన్ని తక్కువ రేటుకు కొంటూ రైతులను దళారులు దగా చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని గన్నీ బ్యాగులు లేక సమయానికి లారీలు రాక కాంటాలు జరగకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు మిల్లర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి జరుగుతోందని, మిల్లర్లు, ప్రభుత్వం మధ్య ఉన్న సమస్యలలో ధాన్యం రైతులను బలి చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం కాంటాలు వేయడం కోసం గన్ని సంచులు సరఫరా చేయకపోవడం, కాంటాలు వేసిన ధాన్యం బస్తాలు తరలింపు చేయకపోవడంతో వర్షాలకి తడిసి రైతులు తీవ్ర అగచాట్లు పడుతున్నారని, గాలి దుమారం, వడగండ్ల వానతో మధ్యాహ్నం ధాన్యం ఆరబోయడం, సాయంత్రం పోగు వేయడం జరుగుతుందని, వాతావరణ మార్పులు గమనంలోకి తీసుకుని ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, వై. విక్రమ్, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావులు పాల్గొన్నారు.




# సైన్యం చూపిన ధైర్యం గర్వకారణం




**ఖమ్మం - మహా:** ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రస్థావరాలపై దాడి చేసి భారత సైన్యం చూపిన ధైర్యం దేశానికే గర్వకారణం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. టీపీసీ ఆదేశానుసారం గురువారం నగరంలో భారత్ ఆర్మీకి మద్దతుగా సంజీవరెడ్డి భవనం నుండి అమరవీరుల స్థూపం వరకు శాంతియుత సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అద్యక్షులు, డివిజన్ అద్యక్షులు,కార్పొరేటర్లు, ప్రస్తుత,మాజి ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్ లో దాగిన ఉగ్రమూకలపై రుద్రతాండవమాడి, సింధూర్ ఆపరేషన్ విజయవంతంగా ముగించి సుమారు 80 మంది ఉగ్రవాదులను హతమార్చిందని అన్నారు.పాక్ లోని ఉగ్రవాద సంస్థలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు యావత్తు దేశ ప్రజలు గర్వపడేలా చేశాయని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి భారతీయ పౌరుడు భారత సైన్యానికి అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ పాల్గొన్న ప్రతి సైనికుడికి అభినందనలు తెలియజేశారు.జై హింద్ జై భరత్ అంటూ నినాదాలు తీశారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఏ ఐ సీ సీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,నల్లమల వేంకటేశ్వర్లు, సాధు రమేష్ రెడ్డి,టి పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, కమర్తపు మురళీ, రావూరి సైదుబాబు, గజ్జల లక్ష్మీ వెంకన్న,కొప్పేర సరిత ఉపేందర్,పల్లెబోయిన భారతీచంద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హారికానాయుడు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముడుముంతల గంగరాజు యాదవ్, కమతం రామకృష్ణ,వాసిం, మార్కెట్ ఐ ఎన్ టి యు సి అద్యక్షులు ఫజల్,నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహారావు,మహమూద్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,బొమ్మ ఉదయ్, యూసఫ్,చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప ,ఊరుకొండ చంద్రిక, సుగుణ,బిక్కసాని స్వరూప, బలుసు లక్ష్మీ, రమాదేవి భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, యాసబోయిన శ్రీశైలం,నూకారపు వేంకటేశ్వరరావు, గడ్డికొప్పుల ఆనందరావు, నాగటి చంద్రం, భాస్కర్, ఆదర్శ నాయుడు, బెజ్జం గంగాధర్, క్రాంతి, కిరణ్, ఆర్ కె, ఇబ్రహీం తదితర నాయకులు పాల్గొన్నారు.




## ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

**కారేపల్లి, మహా:** ఉగ్రవాదుపలపై భారత సైన్యం చేస్తున్నఆపరేషన్ సింధూర్ కు సీపీఐ(ఎం) సంఘీభావం ప్రకటించింది. దీనికి సంబంధించి గురువారం కారేపల్లి లో సీపీఐ(ఎం) సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఉగ్రవాదం నశించాలని, జై జవాన్ అంటూ నినదించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ దేశానికి మెజారిటీ, మైనారిటీ ఏ ఉగ్రవాదమైన ప్రమాదమన్నారు. వీటిని ప్రారంభలోనే అణిచివేయాలన్నారు. ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం గురి తప్పకుండా దాడులు చేయటం అభినందనీయమన్నారు. ఉగ్రవాదంను అణచివేస్తునే దానిని ప్రోత్సహించే శక్తులను ఒంటరి చేయటానికి భారత పాలకులు ప్రపంచ దేశాలను ఒప్పించాలన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదం అభివఅద్ధికి ప్రతిబంధకాలన్నారు. ఏదేశమైన పాలకులు తమ అధికారం కోసం అనైక్యతను పోషిస్తాయన్నారు. కులమతాల విద్వేషాలతో పబ్బంగడుపుకోవాలనిచూసే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రవసీపీఐ(ఎం) నాయకులు తలారి దేవప్రకాష్, మండల కమిటీ సభ్యులు ముండ్ల ఏకాంబరం, శాఖ కార్యదర్శి అన్నవరపు కఅష్ణ, కరకపల్లి రాయమల్లు, ముక్క సీతారాములు, ఆరెల్లి శ్రీరాములు, తిరపయ్య, రాయుడు, ఎస్‌కె.బందేలి, శ్రీను పాల్గొన్నారు.

# వైరా ఏసీపీగా సారంగపాణి



**వైరా - మహా:** టీజీపీఏలో పనిచేస్తున్న డీఎస్పీ శ్రీ ఎస్. శరంగపాణిని ఖమ్మం జిల్లాలోని వైరా ఏసీపీ కార్యాలయంలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అదే విధంగా వైరా (ఖమ్మం) ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎం.ఎ. రహీమ్‌ను హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఈ బదిలీలను పరిపాలనా అవసరాల నిమిత్తమే తీసుకున్నదిగా పేర్కొంటూ, సంబంధిత అధికారులకు వెంటనే అప్పగింతలు పూర్తిచేసి కొత్త పోస్టింగులకు హాజరుకావాలని ఆదేశించారు. అలాగే, నియామకమైన స్థలాల్లో రిపోర్ట్ చేసిన తేదీని తెలియజేయాలని కూడా పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ వల్లే మాదిగలకు న్యాయం

## మందకృష్ణ వల్లే అన్యాయం జరుగుతోంది

## మందకృష్ణ మాదిగపై పిడమర్తి రవి హాట్ కామెంట్స్

**కూసుమంచి మే 8, మహా:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ రెడ్డి వల్ల మాదిగల న్యాయం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే న్యాయం జరుగుతుందని మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడమర్తి రవి అన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై పిడమర్తి రవి హాట్ కామెంట్స్ చేశారు. కూసుమంచి మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ.. 30 సంవత్సరాల మాదిగల నిర్వీరామ పోరాట ఫలితంగా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి వల్ల మాదిగలకు న్యాయం జరుగుతుంటే.. ఆంధ్రప్రదేశ్‌లో మందకృష్ణ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రోస్టర్ పాయింట్ 6 శాతం కాకుండా 7 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మందకృష్ణ మాదిగ కృషి చేయాలని సూచించారు. వర్గీకరణ విజయోత్సవ సభకు ప్రతి ఇంటి నుండి ఒకరు వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వర్గీకరణ జీవో వచ్చిన తర్వాత, తెలంగాణలో కూడా జిల్లాల వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పిడమర్తి రవి ప్రకటన చేశారు. అదేవిధంగా ఆంధ్రలో ఎస్సీ వర్గీకరణలో చంద్రబాబు నాయుడు వల్ల మాదిగల అన్యాయం జరిగిందన్నారు. వర్గీకరణ ఉద్యమం చేసింది మాదిగలైతే లాభం జరిగింది ఆంధ్రలో మాలలకు అని అన్నారు. రోస్టర్ లో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిచేయాల్సిందిగా చంద్రబాబు నాయుడుని కోరుతున్నామని తెలిపారు. ముందు నుంచి మాదిగలు మీ కూటమిలో భాగస్వామ్యం ఉన్నప్పటికీ మీరు మాదిగలను విస్మరించడం అన్యాయం, ఇప్పటికైనా మీరు దాని సరిచేయాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. 2026లో జరిగే జనాభా లెక్కల్లో ఆంధ్రాలో జిల్లాల వారిగా వర్గీకరణతో పాటు తెలంగాణలో కూడా జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని కోరుతున్నామని తెలిపారు. అదేవిధంగా మే నెలలో పెరేడ్ గ్రౌండ్ లో విజయోత్సవ సభ జరపాలని మేము ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తా ఉన్నామని కోరారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో ఎస్సీ వర్గీకరణ విజవోత్సవ సంబరాలు చేస్తున్నామని, గురువారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి లో స్వీట్లు పంపిణి చేసి, సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, పాలేరు నియోజకవర్గం అధ్యక్షులు జిల్లా విజయ్ కుమార్ మాదిగ, జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేష్, విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, శ్రీనివాస్, నందిపాటి గురువయ్య, నందిపాటి ఉపేందర్ పాల్గొన్నారు.






# కోటమైసమ్మ దేవాలయ దుకాణాల వేలం

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండంలో ఉసిరికాయలపల్లి లోని శ్రీ కోట మైసమ్మ ఆలయ దుకాణ సముదాయానికి గురువారం దేవదాయశాఖ అధికారులు వేలం పాట నిర్వహించారు. దుకాణాల సముదాయం, కొబ్బరి చిప్పలు సేకరణ, టెంటు సామాన్ల కు సంబంధించి వేలం వేశారు. ఈ వేలం లో గతంకంటే స్వల్పంగా ఆదాయం పెరిగింది. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఈవో వేణుగోపాలచార్యులు ఆలయ ప్రాంగణంలో వేలంపాటలు నిర్వహించారు.ఏడాది పాటు ఆలయంలో కొబ్బరి చిప్పలు సేకరణకు సంబంధించి గుగులోతు నవీన్ రూ.15,500 లకు దక్కించుకున్నారు. దుకాణాల సముదాయాలకు సంబంధించి గతంలో ఏడాదికి ఒక దుకాణానికి రూ.21800 ఉండగా అది రూ.31800 పెరిగింది. టెంట్ సామాన్లు సరఫరాకు సంబంధించి నిర్వహించిన వేలంలో గుగులోతు దస్రు రూ.3.15 లక్షలకు దక్కించుకున్నారు. గత ఏడాది కంటే రూ.65 వేలు అధికంగా వచ్చింది. దుకాణాల సముదాయానికి నెలకు రూ.3వేల కు పాట దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఈవో ఎం.అనిల్‌కుమార్ మాట్లాడుతూ వేలం పాటలో పాల్గన్న పాటదారులు నిబంధనలకు అనుగుణంగా పైకం సకాలంలో చెల్లించాలన్నారు. లేకపోతే వేలం రద్దు చేసి తిరిగి వేలం పాటలు నిర్వహిస్తామన్నారు. ఆలయ అభివఅద్ధికి సహకరిస్తున్న గ్రామస్తులు, దాతలు లకు కఅతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం శాఖ సిబ్బంది పగడాల మోహనకృష్ణ, సత్యం , మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, మాజీ ఎంపీటీసీలు గడ్డం వెంకటేశ్వర్లు, మూడు జ్యోతి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం, మే 8 (మహ):** భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ తెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమాచార హక్కు మరియు గ్రామ సభ కోసం సామర్థ్య నిర్మాణ కేంద్రం( సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ భాగస్వామ్యంతో ప్రాంతీయ శిక్షణ కేంద్రం ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మొదలైంది. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామ సభ యొక్క పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం మరియు స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామ సభలను బలోపేతం చేయడం, మహిళా-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత మరియు బాలల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడింది. మొదటి రోజు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభ సమాచార హక్కు వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రమౌళి జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరూ చిత్తశుద్ధితో శిక్షణ కార్యక్రమం పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నూతన వధువరులను ఆశ్వీరదించిన మంత్రి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి మే 08 మహా:** రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలం లోని పలు గ్రామాలలో గురువారం పర్యటించారు. ఆచార్లగూడెం, బోదులబండ గ్రామాలకు చెందిన నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# జాలరీ కి చిక్కిన ఆరుదైన చేప...!

**నేలకొండపల్లి మే 08 మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి ఏటి లో జాలరి కి అరుదైన చేప చిక్కింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఉపేందర్ అనే జాలరి రోజు మాదిరిగానే స్థానిక ఏటి లో చేపల కోసం వలను విసరగా... అందులో అరుదైన చేప చిక్కింది. దెయ్యంబేరు అనే సముద్రం చేప చిక్కినట్లు మత్స్యకారుడు తెలిపారు. అరుదైన చేప ను స్థానికులు పెద్ద సంఖ్యలో తిలకించారు.

# ఇసుక దందా



- చింతకానీ-ముదిగొండలో కోట్లకు గండిపెట్టిన అక్రమ ఇసుక రవాణా
- పాస్‌బుక్‌ల వెనుక బడా నేతల గుట్టు?
- అనుమతి లేకుండానే ఇసుక ర్యాంప్.. రెవెన్యూకు చుక్కలు
- రోజుకు లక్షల వసూళ్లు.. ప్రభుత్వ ఆదాయానికి గండిపెట్టిన దందా

**మ్మం - మహా:** ఉపముఖ్యమంత్రి నియోజకవర్గం హద్దుల్లోనే, చింతకాని ముదిగొండ మండలాల మధ్య విస్తరించిన చిన్నమండవ మున్నేరు పరివాహక ప్రాంతంలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే జరుగుతున్న ఇసుక దందా మండల ప్రజలను హతమార్చుతోంది. పట్టా భూముల పేరుతో ఏర్పాటు చేసిన ర్యాంపుల నుంచి రోజుకు వందల ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలింపునకు ఎటువంటి అధికార ఆమోదాలు లేకుండా వ్యవస్థను దెబ్బతీయడమే కాదు, ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి భారీ గండిపడుతోంది. అధికార పార్టీతో అనుబంధం ఉన్న ప్రైవేట్ వ్యక్తులు నిబంధనలు ఉల్లంఘిస్తూ, రెవెన్యూ సిబ్బందిని అణచివేసే స్థాయికి చేరిపోయారు. ప్రశ్నించిన వారికి బెదిరింపులు, దాడుల పంథా ప్రారంభమవుతోంది. శ్రద్ధతో విశ్లేషించిన ఈ కథనంలో, ఈ మాఫియా తంత్రాల వెనుకున్న అసలైన ధనదుందుభి, అధికార యంత్రాంగం అప్రతిభ, ప్రజా ఆవేదన అన్నింటినీ మీరు తెలుసుకోగలరు.

చింతకాని మండలం పరిధిలోని ముదిగొండ సరిహద్దుల్లోని చిన్నమండవ గ్రామం సమీపంలో మున్నేరు నది పరివాహక ప్రాంతం లో ముసురుకుపోయిన ఇసుక మాఫియా కార్యకలాపాలు గ్రామాల నుంచే వెలుగులోకి వచ్చాయి. పట్టా భూముల పేరుతో ఉన్న ర్యాంపుల ద్వారా అనుమతులు లేకుండా జరుగుతున్న ఇసుక తరలింపుకు ప్రత్యక్ష సాక్షిగా మారుతోంది స్థానిక సమాజం. రోజుకు 100ల ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తుండగా, ఒక్కో ట్రాక్టర్ నుంచి ?1,000 రూపాయల వసూళ్లు అవుతున్నట్లు సమాచారం. ఈ విధంగా రోజుకు రూ.4లక్షల నుంచి రూ.5లక్షల వరకు దందా సాగుతోందని, నెలకు కోట్లు వసూలవుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. ఇది చట్టవిరుద్ధమైన చర్యే కాకుండా ప్రభుత్వ ఆదాయాన్ని నెత్తిన తిప్పే గండిగా మారింది. రెవెన్యూ శాఖ, మైనింగ్ శాఖ లాంటి ప్రభుత్వ వ్యవస్థలు నిశ్చలంగా ఉండిపోవడం, అధికారులపై ప్రభావం చూపేలా ప్రైవేట్ వ్యక్తులు వ్యవహరిస్తుండటమే ఈ దందాకు ప్రోత్సాహమిస్తోంది. “నేను అధికార పార్టీకి చెందినవాడిని, అధికారులు అందరూ నా మాటలే వింటారు” అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్టు స్థానికులు వాపోతున్నారు. ప్రశ్నిస్తే వారిపై దాడులకు తెగబడే ధైర్యం కనబరుస్తుండడం ప్రజలను మరింత భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇక మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇసుక ర్యాంప్ పాస్‌బుక్‌లు ఎక్కడి నుంచి వచ్చాయన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. పట్టా భూమిలో ఇసుక ఉన్నదన్న నిబంధనల ఆధారంగా మాత్రమే అనుమతులు ఇవ్వవలసి ఉండగా, ఇక్కడ ఎలాంటి ప్రభుత్వ ఆమోదం లేకుండానే ఇసుక తరలింపు జరగడం గంభీరమైన నేరంగా నిలుస్తోంది. గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న విషయం ఏమంటే ౨ ర్యాంప్ వద్ద ఉన్న పాస్‌బుక్‌లను ఆమోదించిన అధికారులను గుర్తించి, వారు పాస్‌బుక్‌ను ఎలా జారీ చేశారో విచారించాలి. సరైన ఆధారాలు లేనిపక్షంలో ఆ సర్వే నంబర్లను రద్దు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించడం మైనింగ్ చట్ట ప్రకారం నేరమే. పైగా ప్రభుత్వానికి రావలసిన ఆదాయం దారి మళ్లించడం పెద్ద ఎత్తున ఆర్థిక దోపిడీ కిందకే వస్తుంది. ఈ విషయాన్ని ప్రజలు ముక్తకంఠంతో ఎదగ్గా చెబుతున్నా అధికార యంత్రాంగం మాత్రం గండిపడిన విధంగా వ్యవహరిస్తోంది. ఇటువంటి అక్రమ కార్యకలాపాలు ఉపముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలోనే జరుగుతుండగా, ఈ విషయం వారికి తెలియకుండా జరుగుతోందా? లేక తెలియజేయకపోయినా ధనబలంతో జాగ్రత్త పడుతున్నారా? అన్న ప్రశ్నలు గ్రామస్థుల నోట వినిపిస్తున్నాయి. ఒక్కసారి సమగ్ర దర్యాప్తు జరిగితే ఈ దందా వెనుక పెద్ద నేతల పాత్ర వెలుగులోకి రావడం ఖాయం అంటున్నారు గ్రామస్థులు.

# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

- నీటి ఎద్దడి నివారణకు 8.92కోట్ల డిఎంఎఫ్టి నిధులు మంజూరు
- తీరనున్న నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలు
- త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం, మే 8 మహా:** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చేపెట్టాలనే లక్ష్యంతో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. కూనంనేని ప్రతిపాదన మేరకు నియోజకవర్గలో నీటి సమస్య పరిస్కారంకోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్ (డిఎంఎఫ్టి) ద్వారా రూ.8.92 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వలు జారీ అయ్యాయి. ఈ నిధులతో ట్యాంకులు, పంపు హౌజులు, సంపులు, నూతన పైపు లైన్లు, పైపులైన్ల మరమ్మత్తులు, బోర్లు ఏర్పాటు చేయనున్నారు. కోయగూడెం, సోలెంగుంపు, శేషయ్య గుంపు, ఉప్పరిగూడెం, నర్సింహసాగర్, నారంగ్ తండా, నిమ్మలగూడెం, సింగభూపాలెం, పెనుబల్లి, సాటివారిగూడెం, కరిగేట్టు, సరెకల్లు గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిస్కారంకోసం రూ.2.92కోట్లు మంజూరుకాగా, చుంచుపల్లి మండలానికి రూ.1.70కోట్లు, సుజాతనగర్ మండలానికి రూ.1.40కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలానికి రూ.1.53కోట్లు, పాల్వంచ మండలానికి రూ.1.37కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 71పనులు చేపట్టనున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు, డిఎంఎఫ్టి ద్వారా మంజూరైన రూ.8.92కోట్ల విలువచేసే పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేస్తామని, కాలకతీతంగా ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య పరిస్కారంకోసం కృషి జరుగుతోందని, ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేపట్టి ప్రజల నీటి కస్టాలు తీర్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంజూరైన రూ.8.92 పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి సమస్య ఉండదని కూనంనేని స్పష్టం చేశారు. నీటి సమస్య పరిస్కారంకోసం పెద్దమొత్తంలో నిధులు రాబట్టడం పట్ల కూనంనేని ప్రజల నుంచి హర్షం వ్యక్తం చేశారు.



# ఉగ్రవాదం దేశానికి ప్రమాదం

- పెరుగుతున్న ఆర్థిక అంతరాలు
- కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం లేదు
- ఈర్లపుడి సభలో కూనంనేని

**ఖమ్మం - మహా:** ఉగ్రవాదం దేశానికి ప్రమాదమని అది ఏ రూపంలో ఉన్న ఉగ్రవాదాన్ని తుద ముట్టించాల్సిందేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. -ఉగ్రవాదంపై పోరుకు భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడమే కాకుండా కవ్వింపు చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత సంబురాల్లో భాగంగా గురువారం రఘునాథపాలెం మండల పరిధిలోని ఈర్లపుడిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. సభకు ముందు గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు -ఆవిష్కరించారు. మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని సంపద కొందరి చేతుల్లో పోగుపడుతుందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గడిచిన రెండు దశాబ్దాలలో సంపన్నుల సంఖ్య గణనీయంగా పెరగగా దారిద్ర్యరేఖకు -దిగువన జీవించే వారి సంఖ్య క్రమేపి పెరుగుతూ వచ్చిందన్నారు. కుటుంబ అవసరాలకు కనీసం ఖర్చు చేయలేని -ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుటుంబాల సంఖ్య పెరగడం ఇబ్బందికరమన్నారు. మతం మాటున కర్మ సిద్ధాంతాన్ని తీసుకు వస్తున్నారని ఇది ప్రమాదకరమని సాంబశివరావు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అదే పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సైతం పరిగణలోకి తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రపంచంలో కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం మరో సిద్ధాంతం లేదని -ఆయన తెలిపారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో అనేక విజయాలను సాధించడం జరిగిందని పేదల పక్షాన నిరంతరం నికరంగా పోరాడేది ఎర్ర జెండా మాత్రమేనన్నారు. స్వాతంత్ర్య సమరంలోనూ సాయుధ తెలంగాణ పోరాటంలోనూ భారత కమ్యూనిస్టు పార్టీ వీరోచిత పాత్ర పోషించిందని నాటి పోరాట ఘట్టాలను నేటి తరాలకు తెలియజేసేందుకు శత వసంత సభలను నిర్వహిస్తున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీ లేకుంటే హక్కులు సాధించబడేవి కావని యువజన విద్యార్థి కార్మిక, కర్షక, మహిళా హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఎర్ర -జెండా నిరంతరం పోరాడుతుందన్నారు. సమాజాన్ని మార్చేది, మార్చగలిగేది ఎర్ర జెండా మాత్రమేనని కూనంనేని తెలిపారు. ఎన్నికలు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ క్రమంలో ఒక భాగం మాత్రమేనని ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు ప్రసంగించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు -శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, అజ్మీర రామ్మూర్తి, పగడాల మల్లేష్, నాయకులు వరద నర్సింహారావు, -బాగం ప్రసాద్, వెంకయ్య, బానోత్ రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.